# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES




పెన్‌పహాడ్ : కాంగ్రెస్, బీజేపీ వార్డు సభ్యులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

## సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

8లో..

**60ఏండ్లలో చేయనోళ్లు ఇప్పుడేం వెలగబెడుతారు**

**కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పాలనలో తెలంగాణ చీకటిమయం**

**బీఆర్ఎస్ సర్కారు వచ్చాకే వెలుగులు**

**దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

'ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ ప్రాంతం చీకటిమయంగా మారింది. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు రాకతో వెలుగులు నిండాయి.' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పెన్‌పహాడ్‌లో గురువారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తాము గెలిస్తే అది చేస్తాం.. ఇది చేస్తామని చెప్తున్నారని, 60ఏండ్లలో చేయనోళ్లు ఇప్పుడేం వెలగబెడుతారని ఎద్దేవా చేశారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని పారాయి పాలనలో పెట్టి వారి మోచేతి నీళ్లు తాగిన వారికి తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని పిలుపునిచ్చారు. అనంతరం దూపాడ్, లింగాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ వార్డు సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– పెన్‌పహాడ్, నవంబర్ 2




సూర్యాపేటలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం

# నేటి నుంచి నామినేషన్లు

**ఈ నెల 10 వరకు స్వీకరణ.. 13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ**

- 30న పోలింగ్.. డిసెంబర్ 3న కౌంటింగ్
- జిల్లా వ్యాప్తంగా నాలుగు చోట్ల ఆర్వో కేంద్రాలు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- నిబంధనలు పాటించాలి.. ఉల్లంఘిస్తే చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావ్

3లో..

రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ ఎన్నికలకు శుక్రవారం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనుండగా.. ఆ వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, రోజూ ఉదయం 11నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వం సిద్ధం చేసినట్లు చెప్పారు. 13వ తేదీన స్క్రూటినీ నిర్వహిస్తామని, 15వరకు ఉపసంహరణకు గడువు ఉన్నదని తెలిపారు. ఈ నెల 30న ఉదయం 7నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ ఉంటుందని, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్వో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, లోపలికి నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు.

– సూర్యాపేట, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)

## నామినేషన్లకు శుభ ఘడియలు

**7, 8, 9తేదీల్లో ఎక్కువగా దాఖలయ్యే అవకాశం**

4లో..

రామగిరి, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ఈ నెల 10వరకు కొనసాగనుంది. కాగా.. నామినేషన్లు సమర్పించేందుకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకుంటున్నారు. ఈ నెల 4, 7, 8, 9, 10 తేదీల్లో మంచి ఘడియలు ఉన్నట్లు పురోహితులు, సిద్ధాంతులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలమైన తేదీల్లో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అత్యధికంగా ఈ నెల 7, 8, 9తేదీల్లో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

# విపక్షం.. గందరగోళం

**అభ్యర్థులను తేల్చుకోలేక సతమతం**

**కాంగ్రెస్‌లో మూడు సీట్లపై వీడని పీటముడి**

**మరో నాలుగు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు**

**ఆరు స్థానాల్లో పోటీకి సిద్ధమవుతున్న సీపీఎం**

**నేడు స్పష్టత రానున్న సీపీఐ స్థానాలు**

4లో..

**ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు**

**నేడే ఎన్నికల నోటిఫికేషన్.. ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ**

అసెంబ్లీ ఎన్నికల పర్వంలో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ కానుండగా.. విపక్షాలు ఇంకా అభ్యర్థులను తేల్చుకోలేక గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నాయి. శుక్రవారం నుంచి ఈ నెల 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా.. ఇప్పటికే బీ ఫారాలు అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులంతా ప్రచారంలో దూసుకుపోతూ నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీలు మాత్రం నేటికీ అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులెవరో తేల్చుకోలేక పోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో మూడు స్థానాల్లో అనిశ్చితి కొనసాగుతుండగా.. బీజేపీ గురువారం మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని ఇన్నాళ్లు వేచిచూసిన సీపీఎం.. ఒంటరిగా పోటీకి సిద్ధపడింది. జిల్లాలో మొత్తం ఆరు స్థానాల్లో పోటీ చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. సీపీఐ విషయంలో కాంగ్రెస్‌తో పొత్తు, పోటీ స్థానాలపై నేడు స్పష్టత రానున్నట్లు తెలిసింది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతుంటే.. విపక్షాల్లో నెలకొన్న గందరగోళంపై ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారి తీసింది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)

## ప్రజా సేవే నా లక్ష్యం

**తండాలకు స్వయం ప్రతిపత్తి కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే**

**కష్టకాలంలో కన్నెత్తి చూడని కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు**

7లో..

**సేవకుడిగా పనిచేస్తా.. ఆశీర్వదించండి**

**కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

**ఆలయాల్లో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభం**



కోదాడ మండలం మంగలి తండాలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు